ప్రజాజ్యోతి
నిజామాబాద్ కామారెడ్డి
మంగళవారం । 03 । జూన్ । 2025 పేజీలు 7

# అభివృద్ధికి నూరు రోజుల ప్రణాళిక



ఎల్లారెడ్డి జూన్-2(ప్రజా జ్యోతి)

పురపాలక శాఖ ఆదేశానుసారం సోమవారం నుండి ప్రారంభమైన మున్సిపాలిటీల్లో వందరోజుల కార్యచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఎల్లారెడ్డి పట్టణ అభివృద్ధికి కార్యాచరణ రూపొందించినట్లు మున్సిపల్ కమిషనర్ మహేష్ సోమవారం అన్నారు. ఈ నేపథ్యంలో నిర్వహించే ప్రదర్శనను సోమవారం పట్టణంలో అధికార ప్రజాప్రతినిధులతో, మెప్మా కార్మికుల సిబ్బందితో ర్యాలీని ఆయన ప్రారంభించారు. మున్సిపల్ కార్యాలయం నుంచి గాంధీజీ వరకు ర్యాలీ నిర్వహించి పర్యావరణ పరిరక్షణ పారిశుద్ధంపై ఈ సందర్భంగా పట్టణ వీదుల్లో ప్రదర్శన నిర్వహించి పారిశుధ్యం,తాగునీరు, వీధి లైట్ల నిర్వహణతో పాటు వర్షాకాలంలో వ్యాపించే వ్యాదుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ప్రణాళికపై పౌర ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మహేష్, మేనేజర్ స్రవంతి, పట్టణ అధ్యక్షులు వినోద్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా, మాజీ వైస్ ఎంపీపీ నూనుగొండ శ్రీనివాస్, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శభాష్.. చింతల ప్రభాకర్

**ప్రభుత్వ పాఠశాలలో తన ఇద్దరు పిల్లలను చేర్పించిన ప్రధానోపాధ్యాయుడు**



బిబిపేట మండల్
ప్రజా జ్యోతి జూన్ 2

బీబీపేట మండలంలోని మాందాపూర్ గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల యందు 2025 -2026 విద్యా సంవత్సరానికి గాను ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల మహమ్మదాపూర్ లో తన ఇద్దరు పిల్లలు చింతల మృణాళిని 3 వ తరగతి లో చింతల శివ కేశవ్ 1 వ తరగతి లో చేర్పించిన ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు చింతల ప్రభాకర్ ఒక ఆదర్శ ప్రధానోపాధ్యాయుడిగా నిలిచారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ఈ విద్యా సంవత్సరం నుండి మా పాఠశాలలో మొదలవుతున్న (1) నర్సరీ ఎల్కేజీ యూకేజీ తరగతులు (2) ఎల్కేజీ నుండి 5 వ తరగతి వరకు హిందీ మరియు సామాన్య సాంఘిక విషయ బోధన (3) 1 వ తరగతి నుండి 5 వ తరగతి వరకు కంప్యూటర్ విద్య(ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్)(4) డిజిటల్ తరగతులు (5) నాణ్యమైన విద్య మరియు భోజనం(6) అనుభవం గల 8 మంది ఉపాధ్యాయ బృందం ఇలా ఎన్నో వసతులు గల మా పాఠశాలలో మీ పిల్లల్ని చేర్పించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసే అవకాశాన్ని మాకు కల్పించాలని మిమ్మల్ని కోరుచున్నామని ఆయన చెప్పారు.

## లబ్ధిదారులకు 'ఇందిరమ్మ' పత్రాలు

నాగిరెడ్డిపేట్,జూన్02(ప్రజాజ్యోతి)

నాగిరెడ్డిపేట మండలంలోని తాండూర్ గ్రామంలో లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను సోమవారం ఎల్లారెడ్డి డీఎల్పీవో,మండల ప్రత్యేక అధికారి సురేందర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డీఎల్పీవో మాట్లాడుతూ ప్రతి ఇంటి నిర్మాణం ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా నిర్మించుకోవాలని సూచించారు. షేర్ వాల్ టెక్నాలజీ గురించి లబ్దిదారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శి సంతోష్ కుమార్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దేవకుమార్,నాయకులు సంగయ్య,హన్మంత్ రెడ్డి ప్రభాకర్,సిద్దిరాములు తదితరులు పాల్గొన్నారు.



# ముగ్గురు గల్లంతు

**నిజాంసాగర్ బ్యాక్ వాటర్‌లో ఈతకెళ్లిన..**

**సోమార్‌పేట శివారులో ఘటన**







ఎల్లారెడ్డి, జూన్ 2, ( ప్రజా జ్యోతి) :

ఎల్లారెడ్డి మండలం సోమార్ పేట్ గ్రామ శివారులోని నిజాంసాగర్ బ్యాక్ వాటర్ లో ఈతకు వెళ్లిన ముగ్గురు యువకులు గల్లంతైనట్లు గ్రామస్తులు సోమవారం రాత్రి తెలిపారు. గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి, సోమార్పేట్ గ్రామ శివారులోని పిప్పిర్యాగడి తాండా సమీపం వద్ద నిజాంసాగర్ బ్యాక్ వాటర్లో 11 మంది యువకులు సరదాగా ఈత కొట్టడానికి వెళ్ళారు. వీరిలో ముగ్గురు చాలా లోపలికి వెళ్ళడంతో ఒడ్డుకు చేరుకోలేక పోయారు. మిగతా యువకులు ఒడ్డుకు చేరుకుని తల్లి తండ్రులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న ఎల్లారెడ్డి మాజీ వైస్ ఎంపిపి నునుగొండ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా, నాయకులు మంచిర్యాల విద్యాసాగర్ లు ఫైర్ రెస్క్యూ సిబ్బందికి, పోలీసులకు సమాచారం అందించి, వారితోపాటు గ్రామస్తులతో కలిసి బ్యాక్ వాటర్ వద్దకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. చీకటి కావడంతో సహాయక చర్యలు ఆపివేశారు. ఉదయం సహాయక చర్యలు చేపట్టనున్న రెస్క్యూ టీమ్ తెలిపారు. మిగితా యువకులను వారి తల్లితండ్రులకు అప్పగించారు. గల్లంతైన వారిలో ఎల్లారెడ్డి, కళ్యాణి , సోమర్ పేట్ గ్రామాలకు చెందిన మధుకర్ గౌడ్ (17), నవీన్ (23), హర్షవర్ధన్ (17)లు ముగ్గురు ఉన్నారు. వీరి ఆచూకీ ఇంకా లభ్యం కాలేదు. పిల్లల గల్లంతుతో తల్లి తండ్రులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. గ్రామాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి.





## ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం

**ఆర్మూర్ మే 2 ఆర్ సి (ప్రజాజ్యోతి)** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గోవింద్ పేట్ గ్రామం లో సంఘం ఛైర్మెన్ బంటు మహిపాల్ , తెలంగాణ తల్లికి పూలమాలలు వేసి జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఇట్టి కార్యక్రమంలోమాజీ ఉప సర్పంచ్ బండమీది గంగాధర్, మాజీ ఎంపీటీసీ యాళ్ల రాజ్ కుమార్, గ్రామపంచాయతీ సెక్రటరీ సుకన్య, సొసైటీ సెక్రటరీ బొడ్డు రమేష్,రైతులు, సంఘ సభ్యులు సిబ్బంది రైతులు ప్రజలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియ మార్గదర్శకాలకు లోబడి చేపట్టాలి : డిటిఎఫ్

**నిజామాబాద్ అర్బన్, ప్రజా జ్యోతి, జూన్ 2 :** పాఠశాలల పునః ప్రారంభం( 12.6.2025)నాటికే జిల్లాలోని వివిధ పాఠశాలల లోని అదనపు ఉపాధ్యాయులను అవసరమైన పాఠశాలలకు ఉప బదిలీ చేయాలని పాఠశాల విద్య శాఖ డైరెక్టర్ ఆదేశాలు జారీ చేసినారు. అయితే వీటిని గతంలో ఉన్న నిబంధనలకు (విద్యార్థుల ఉపాధ్యాయ నిష్పత్తి) అనుగుణంగా చేపట్టాలని నిర్ణయించడం జరిగింది. ఈ క్రమంలో జిల్లా విద్యాశాఖలో సర్దుబాటు ప్రక్రియ మొదలయ్యింది. అదనపు ఉపాధ్యాయులను అదే మండలంలో అవసరమైన పాఠశాలకు ఉపాధ్యాయుల సీనియారిటీ ప్రాతిపదికన సర్దుబాటు చేయాలి, ఒకవేళ ఆ మండలంలో అవసరం లేనప్పుడు మాత్రమే పక్క మండలంలో సర్దుబాటు చేయాలి. ఈ నిబంధన జిల్లా విద్యాశాఖ పాటించడంలో గతంలో వైఫల్యం చెందింది. అదనపు ఉపాధ్యాయులను గుర్తించడంలో, అవసరమైన పాఠశాలలను గుర్తించడంలో, ఉపాధ్యాయుల సీనియారిటీ గుర్తించడంలో అక్రమాలు జరిగి అనేక మంది ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియ అక్రమాలకు తావిచ్చింది. గతంలో జరిగిన ఉపాధ్యాయుల సర్దుబాటు అక్రమాలను గుర్తించి ఉన్నతాధికారులకు డిటిఎఫ్ పక్షాన ఫిర్యాదు కూడా చేయడం జరిగింది. ఈసారైనా గతంలో జరిగిన అక్రమాలు పునరావృత్తం కాకుండా పగడ్బందీగా మార్గదర్శకాలకు కనుగుణంగా సర్దుబాటు ప్రక్రియ నిర్వహించాలని, అట్టి జాబితాను ప్రకటించి అమలు చేయాలని డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ నిజామాబాద్ జిల్లా శాఖ పక్షాన జిల్లా విద్యాశాఖ అధికారికి విజ్ఞప్తి చేస్తున్నాము.

# నల్ల బ్యాడ్జీలతో నిరసన

నిజామాబాద్ అర్బన్, ప్రజా జ్యోతి, జూన్ 2 : తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నూతన అధ్యాపకులకు రావలసిన రెండో వార్షిక ఇంక్రిమెంట్ విషయంలో కుట్రలు చేస్తున్న కొంతమంది వ్యక్తులకు వ్యతిరేకంగా జూన్ 1 నుండి రాష్ట్రంలోని ఇంటర్ మూల్యాంకన కేంద్రాల వద్ద నల్ల బ్యాడ్జీలతో నల్ల చుక్కలతో నిరసన కార్యక్రమం చేపడుతున్నట్లు తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ 475 నిజామాబాద్ జిల్లా అధ్యక్ష ప్రధాన , కార్యదర్శులు లక్ష్మీనారాయణ ,కర్నె శ్రీనివాస్,కామారెడ్డి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి , గంగాధర్,జెట్టి విజయకుమార్, రాష్ట్ర కౌన్సిలర్ ఎన్.లక్ష్మణ్ లు తెలిపారు.



ఆదివారము బోర్డు నుండి వచ్చిన అబ్జర్వర్ కు వినతి పత్రం అందజేశారు. 22 సంవత్సరాల పైగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కాంట్రాక్ట్ లెక్చరర్ గా పని చేస్తూ జీవో నెంబర్ 16 ప్రకారం మే 3 2023 వ సంవత్సరంలో రెగ్యులర్ లెక్చరర్ గా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విధులు చేపట్టడం జరిగిందని గత సంవత్సరం మొదటి వార్షిక ఇంక్రిమెంట్ తీసుకోవడం జరిగిందనిఅన్నారు . మే 4వ, తేదీతో ఎటువంటి రిమార్కులు లేకుండా రెండు సంవత్సరాలు ప్రొహిషనరీ పీరియడ్ పూర్తి చేసుకోవడం జరిగిందని ఈ నేపథ్యంలో పై అధికారుల నుంచి ఎటువంటి లిఖిత పూర్వకమైన ఆదేశాలు లేనప్పటికీ కొంతమంది వ్యక్తులు దురుద్దేశంతో కుట్రపూరితంగా వాట్సాప్ మెసేజ్ లతో నూతన అధ్యాపకులకు సహజంగా రావలసిన రెండవ వార్షిక ఇంక్రిమెంట్ చేయకుండా కుట్రలు పన్నారని ఈ వ్యక్తులే గతం నుంచి కూడా ఇంటర్ విద్యను శాసించాలని రాజ్యాంగేతర శక్తులుగా మారారని బినామీలుగా మారి ఇంటర్ విద్యను గుప్పెట్లో పెట్టుకోవాలని చూస్తున్నారని వీరి కుట్రలు నిరసిస్తూ జూన్ 1వ తేదీ నుండి రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్ స్పాట్ కేంద్రాలలో నల్ల బ్యాడ్జీలు, నల్ల చొక్కాలు ధరించి విధులు నిర్వహిస్తూ నిరసన తెలియజేస్తామని తెలిపారు. ఆదివారం లంచ్ అవర్లో మూల్యాంకన కేంద్రాలలో కాంప్ ఆఫీసర్లకు వార్షిక ఇంక్రిమెంట్ గురించి వినతి పత్రాలు అందజేశారు. ఎఫ్ఆర్ 24 , 26 , 31, ఏపీ సభార్డినేట్ సర్వీస్ 1996 రూల్ నెంబర్ 18 ప్రకారం రెండు సంవత్సరాలు సర్వీస్ పూర్తి చేసుకున్న వారి రెండవ వార్షిక ఇంక్రిమెంట్ చేయాల్సిందేనని డిక్లరేషన్ వంటి మొదలైన కార్యక్రమాలు చేపట్టాల్సిన బాధ్యత అధికారులదే కానీ పనిచేసే ఉద్యోగిది కాదని తెలుపుతూ ఇంటర్ బోర్డు ఉన్నతాధికారులు విషయంలో జోక్యం చేసుకోవాలని కోరారు. కొన్ని కళాశాలలో నూతన అధ్యాపకులకు ఇంక్రిమెంట్ ను ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేసిన ప్రిన్సిపల్స్ అందరికీ వారు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా అధ్యాపకులు అందరికీ విన్నవించుకుంటు న్నామని వారు తెలిపారు.



## అమరుల త్యాగాల ఫలం తెలంగాణ

### డిసిసిబి ఛైర్మెన్ రమేష్ రెడ్డి

**నిజామాబాద్ అర్బన్, ప్రజాజ్యోతి, జూన్ 2** : తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభ సందర్భముగా ప్రధాన కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన బ్యాంకు అధ్యక్షులు కుంట రమేష్ రెడ్డి ఈ సందర్భముగా మాట్లాడుతూ రాష్ట్ర అవతరణ లో అసువులు బాసిన అమరవీరులను స్మరించుకుని, దేశంలో అన్ని రాష్ట్రాల తో పోల్చితే అన్ని రంగాలలో ముందజ లో ఉందన్నారు, దేశానికే దిక్సూచిలా, రాష్ట్ర అభివృద్ధి ప్రగతి ప్రయాణము లో ప్రతి పౌరుడు కలిసి రావాలని పిలుపునిచ్చారు, ఖాతాదారులకు, రైతులకు, సహకార సంఘము ల అధ్యక్షులకు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. ఇటీవల ఐక్యరాజ్యసమితి వారు 2025 వ సంవత్సరం ను అంతర్జాతీయ సహకార సంవత్సరం గా ప్రకటించినందుకు గాను ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు, ఇందుకు గాను బ్యాంకు నందు %Хజ% 2025 పేరుతో ప్రత్యేక నెలవారీ డిపాజిట్ పథకమును సంవత్సరంకు 7.75% వడ్డీ రేటుతో,( సీనియర్ సిటిజన్ 0.5% అదనం) ప్రవేశం పెట్టడం జరిగింది, ఈ సదవకాశమును రైతులు, ఖాతాదారులు ఉపయోగించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో బ్యాంకు డైరెక్టర్లు చంద్రశేఖర్ రెడ్డి, లింగయ్య, యాదగిరి, ముఖ్య కార్యనిర్వహణాధికారి నాగభూషణం వందే, ఉన్నతాధికారులు, ప్రధాన కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## టీయుసిఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా ఎం.నరేందర్, ఎం.సుధాకర్

**నిజామాబాద్ అర్బన్, ప్రజాజ్యోతి, జూన్ 2 :** ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీయుసీఐ) జిల్లా ప్రథమ మహాసభ జయప్రదంగా ముగిసింది. ఈ సందర్భంగా టీయుసీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుధాకర్ మాట్లాడుతూ టీయుసీఐ జిల్లా మహాసభలో గత పోరాటాలను సమీక్షించుకుని భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణను రూపొందించుకున్నామన్నారు. మహాసభలో పలు తీర్మానాలను చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ సంస్థల్లో పనిచేస్తున్న కార్మికులందరికీ కనీస వేతనాలు అమలు చేయాలి. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్న సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయాలి. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులకు ఉద్యోగ, ఆరోగ్య భద్రత కల్పించాలి. పని గంటల పెంపుదల నిర్ణయాన్ని విరమించుకోవాలి. కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలి. ఈ మహాసభలో టీయూసీఐ నూతన జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు.

### జిల్లా నూతన కార్యవర్గం..

అధ్యక్షుడిగా ఎం.నరేందర్, ప్రధాన కార్యదర్శిగా ఎం.సుధాకర్ ఉపాధ్యక్షులుగా ఎం.వెంకన్న, డి.రాజేశ్వర్ సహాయ కార్యదర్శులుగా బి.మల్లేష్, డి.కిషన్ కోశాధికారిగా పి.సాయన్న కార్యవర్గ సభ్యులుగా మురళి, లక్ష్మణ్, రాజేశ్వర్, కిరణ్, లక్ష్మి, రెహనా, ఫాతిమా, లింగం, రవి, గంగాధర్, మక్కన్న మరియు 07 కో ఆప్షన్ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. నూతన కార్యవర్గంతో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సూర్యం ప్రతిజ్ఞ



## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి న్యూస్ జూన్ 2:

కామారెడ్డి జిల్లా కేంద్రంలో కలెక్టర్ ఆఫీస్ వద్ద తెలంగాణ 11వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి , పోలీసు వందనం స్వీకరించారు. అనంతరం.జెండా ఆవిష్కరించి తెలంగాణ ప్రజలకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆఫీస్ లో జరిగిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా కలెక్టర్. ఆశిష్ సంగ్వాన్ . కామారెడ్డి జిల్లా ఎస్పీ. రాజేష్ చంద్ర. గ్రంధాలయ చైర్మన్. కామారెడ్డి ఎ.స్ పి. చైతన్య రెడ్డి. పోలీస్ ఉన్నత అధికారులు. పోలీస్ సిబ్బంది. ఫైర్ సిబ్బంది. 108 సిబ్బంది ఆర్టీసీ సిబ్బంది. ఆశా వర్కర్స్ మహిళా సంఘ అలకు చెందిన మహిళలు పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమంలో. పటేల్ రమేష్ రెడ్డి అమరవీరులను స్మరిస్తూ. తెలంగాణలో జరిగే అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. ఇట్టి కార్యక్రమంలో భాగంగా పలువురు చిన్నారులు చేసిన సాంస్కృతి కార్యక్రమాలు తిలకించి వారికి. పటేల్ రమేష్ రెడ్డి జిల్లా కలెక్టర్ జ్ఞాపికలను అందజేశారు. ఇందులో భాగంగా కామారెడ్డి అగ్ని అగ్నిమాపక సిబ్బంది అగ్రి ప్రమాదం వస్తే ఎలా నివారించాలో. ప్రత్యక్షంగా చూపించారు ఇట్టి విన్యాసాలు చాలా ఆకర్షించాయి.



# తెలంగాణ దేవుడు కేసీఆరే

### బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జీవన్ రెడ్డి

ఆర్మూర్ జూన్ 2 ఆర్ సి (ప్రజాజ్యోతి) కేసీఆర్ నైజం  జైతెలంగాణ అయితే రేవంత్ ఇజం నైతెలంగాణ అని బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా బీ ఆర్ఎస్ శ్రేణులు రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు.



ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కేసీఆర్ రూపం తెలంగాణ చిత్రపటం అని అభివర్ణించారు. 32పార్టీలను ఒప్పించి రాష్ట్రాన్ని సాధించిన యోధుడుకేసీఆర్ అని, ఆయనను మించిన తెలంగాణ ఉద్యమ కారుడు మరొకరు లేరని ఆయన చెప్పారు.ఉద్యమంలో యుద్ధనీతి, పాలనలో రాజనీతి కేసీఆర్ నీతి అని, ప్రజల కడుపు కొట్టడం కాంగ్రెస్ దుర్నీతి అని జీవన్ రెడ్డి ధ్వజమెత్తారు. తెలంగాణ దేముడు, రాముడు కేసీఆరే అయితే తెలంగాణ లంకాసురుడు రేవంత్ అని ఆయన మండిపడ్డారు. కేసీఆర్ అంటే ప్రతీఇంట్లో సంక్షేమం, ప్రతీ కంట్లోసంతోషమని,కాంగ్రెస్ అంటే ప్రతీ ఇంట్లో సంక్షోభం,ప్రతీ కంట్లో విషాదమని జీవన్ రెడ్డి వ్యాఖ్యానించారు. అందాల పోటీలపై ఉన్న శ్రద్ధ అన్నదాతలపై లేదా? అని నిలదీశారు. పండిన పంటలు కొనవా?, రైతుల గోడు వినవా?. ఇందిరమ్మ రాజ్యం అంటే ఇదేనా?, దీన్నే ప్రజా పాలన అంటారా?. ఎక్కడ చూసినా రోడ్లపై ధాన్యం రాసులు, రైతన్న గోసలు కనిపిస్తుంటే అందాల పోటీల్లో మునిగిపోయారా?.రైతు భరోసా ఏమైంది,! రైతు రుణమాఫీ తొండి చేసిండ్రు. నా చెల్లెళ్ళకు ఇస్తానన్న కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ కింద ఇస్తానన్న తులం బంగారం ఏమైంది,అని జీవన్ రెడ్డి నిప్పులు చెరిగారు. అన్నదాతలపై ఇంత అక్కసా రేవంత్? అని ఆయన మండిపడుతూ రైతులతో పెట్టుకున్నోడెవడూ ,కేసీఆర్ తో గోక్కున్నడెవుడూ బాగుపడలేదని జీవన్ రెడ్డి హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి,ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్,మాజీ జెడ్పీ ఛైర్మన్ విఠల్ రావు,మాజీ నగర మేయర్ నీతు కిరణ్,బాజిరెడ్డి జగన్,ప్రభాకర్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల,పట్టణ,గ్రామ శాఖ అధ్యక్షులు,మాజీ జెడ్పీటీసిలు,మాజీ ఎంపిపిలు,మాజీ సర్పంచులు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## ధర్పల్లి మండల వ్యాప్తంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

**ధర్పల్లి, జూన్ 02(ప్రజా జ్యోతి)** మండల వ్యాప్తంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.మండల కార్యాలయాలతో పాటు, గ్రామం పంచాయతీ కార్యాలయాల దగ్గర మువ్వన్నెల జెండా ఎగురవేసి వందనం స్వీకరించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు. వివిధ పార్టీల నాయకులు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. దుబ్బాకలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమాలలో మండల తహసిల్దార్ శాంతా, ఎంపీడీవో బాలకృష్ణ, డిప్యూటీ తాసిల్దార్ ప్రవీణ్ కుమార్ ఆర్ ఐ లు రాజేశ్వర్, రవి, ఎంపీ ఓ రాజేష్, గ్రామపంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి 20 వరకు రెవెన్యూ సదస్సులు



**ధర్పల్లి,జూన్ 02(ప్రజా జ్యోతి)** మండలంలో ఈనెల 3వ తేదీ నుండి 20వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తామని మండల తహసిల్దార్ శాంత తెలిపారు. భూ సమస్యలు ఏవైనా ఉంటే రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకోవాలని ఆమె ప్రజలకు సూచించారు. ప్రతి గ్రామంలో రెండు రోజులు రెవెన్యూ సదస్సు ఉంటుందని ఆమె అన్నారు. మండల ప్రజలు రెవెన్యూ సదస్సును వినియోగించుకోవాలని ఆమె వెల్లడించారు.



## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రొసీడింగ్ కాపీ అందజేత

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోబిన్ ఖాన్.

**రెంజల్ జూన్ 02(ప్రజాజ్యోతి ):** రెంజల్ మండల పరిధిలోని సాటాపూర్ గ్రామంలో శనివారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రొసిడింగ్ కాపీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోబిన్ ఖాన్ లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ పేదల పక్షాన నిలుస్తుందని పేదల కోసం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించిన నమూనా వేయడం జరిగిందని పేర్కొన్నారు. పేదలకు గృహ సౌకర్యం కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణతో ముందుకు సాగుతుందని అన్నారు. ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల కోసం కృషి చేస్తుందని పేర్కొన్నారు. గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణము ప్రతి ఒక్కరు తొందరగా పూర్తి చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటెష్ జాదవ్, ఎంపీవో రఫీక్, పంచాయతీ కార్యదర్శి మెహబూబ్ అలీ మాజీ సర్పంచ్ జావిదోద్దిన్, మండల నాయకులు నితిన్,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహ ప్రతిష్టాపనకు సాటాపూర్

# రామాలయం ముస్తాబు



రెంజల్, జూన్ 02(ప్రజాజ్యోతి): రెంజల్ మండలం సాటాపూర్ గ్రామంలో రామాలయం మందిరంలో బాలయోగి పిట్ల కృష్ణ మహారాజ్, పరమహంస పరివ్రాజక బాలయోగి రాములు మహారాజ్, సురేష్ ఆత్మారాం మహారాజ్, సీతారాం ధ్యాస్ త్యాగి మహారాజ్ ఆధ్వరంలో వేదమంత్రాల సాక్షిగా రామయ్య తండ్రి సీతమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన ఘనంగా నిర్వహించబడుతుందని గ్రామ అభివృద్ధి కమిటీ, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు తెలిపారు. విగ్ర ప్రతిష్టాపన అనంతరం నాలుగు, ఐదు, ఆరు తేదీలలో విగ్రహాల ఊరేగింపు,ప్రత్యేక పూజలు, జాతర మూడు రోజులు అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మండలంలోని ప్రతి గ్రామం నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అన్నప్రదం స్వీకరించి రాముల వారి ఆశీస్సులు పొందాలని గ్రామస్తులు పేర్కొన్నారు.

## రెంజల్ లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**రెంజల్, జూన్ 02(ప్రజా జ్యోతి):** మండల వ్యాప్తంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.మండల కార్యాలయాలతో పాటు, గ్రామ పంచాయతీ కార్యాలయాల దగ్గర మువ్వన్నెల జెండా ఎగురవేసి వందనం స్వీకరించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ మోబిన్ ఖాన్ మాట్లాడుతు తెలంగాణ కోసం ఆసులు బారిన అమరవీరులను స్మరించుకొని తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆసులు బారిన అమరవీరుల త్యాగాలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి ప్రజాప్రతినిధులు, ప్రజలు, అధికారులు అందరూ మూకుమూడిగా కృషి చేయాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేష్ జాదవ్, సిడిసి మాజీ డైరెక్టర్ సాయిబాబా గౌడ్, మండల మహిళ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఇందిరా, ఎంఎల్ రాజు, మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షులు ధనుంజయ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుర్మ శ్రీను, బోధన్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కార్తిక్ యాదవ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గైని కిరణ్, ఏపీఎం చిన్నయ్య, గ్రామపంచాయతీ కార్యదర్శి రాజేందర్, రెంజల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సగ్గు వెంకటి, రెంజల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సాయిలు, ఆసాని అనిల్, సాటాపూర్ మాజీ సర్పంచ్ జావిద్, బోగిడి రవి, సీనియర్ అసిస్టెంట్ అన్వర్, ఏపీఓ రమణ, శివకుమార్,వినాయక రావు, సాయ గౌడ్, బోర్గం గంగాధర్, రాజేశ్వర్, అబ్బోల్ల శ్రీకాంత్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## 13 క్వింటాళ్ల పీడీఎఫ్ బియ్యం పట్టివేత

**ఎల్లారెడ్డి జూన్-2(ప్రజా జ్యోతి)** అక్రమంగా తరలిస్తున్న పీడీఎఫ్ బియ్యంను పోలీసులు సోమవారం పట్టుకున్నాట్లు ఎస్సై బొజ్జ మహేష్ అన్నారు. ఎస్సై మహేష్ సిబ్బందితో కలిసి రాత్రి సమయంలో మెదక్, బోధన్ ప్రధానరహదారిపై మల్లాయిపల్లి వద్ద పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా సోమవారం తెల్లవారుజామున టాటా ఏసీ వాహనంలో వెళుతున్న పిడిఎఫ్ బియ్యాన్ని పట్టుకొన్నమన్నారు. సుమారు 13 క్వింటాళ్ల పిడిఎఫ్ బియ్యం అక్రమంగా తరలిస్తున్నట్లు తెలిపారు. అట్టి వాహనాన్ని సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించి అట్టి వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మహేష్ తెలిపారు. అక్రమంగా పిడిఎస్ బియ్యం తరలిస్తే చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా హెచ్చరించారు.

## పేకాటరాయుళ్లు అరెస్ట్

**ఎల్లారెడ్డి జూన్-2(ప్రజా జ్యోతి)** పేకాట ఆడుతున్న వారిని పోలీసులు అరెస్ట్? చేశారు. ఈ సంఘటన ఎల్లారెడ్డి మండలంలోని శివానగర్ గ్రామ శివారులోని ఎరుకల సాయిలు చేపల దుకాణం పక్కన సోమవారం చోటు చేసుకుంది. స్థానిక పోలీసులు తెలిపిన సమాచారం మేరకు శివానగర్ లోని ఎరుకల సాయిలు చేపల దుకాణం పక్కన పేకాట ఆడుతున్నారని విశ్వసనీయ సమాచారం మేరకు ఎల్లారెడ్డి ఎస్సై మహేష్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను అదుపులోనికి తీసుకొని విచారించారు. నిందితుల నుంచి 5వేల 400 రూపాయల నగదు, 4 సెల్ ఫోన్లు, 3మోటార్ సైకిళ్లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బొజ్జ మహేష్ తెలిపారు. అయన వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.



# తాసిల్దార్ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

### భూ సమస్యల షెడ్యూల్ - తాసిల్దార్ ఉమలత

**రామారెడ్డి జూన్ 02 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల తాసిల్దార్ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ వేడుకలలో సందర్భంగా ఘనంగా పతాక ఆవిష్కరణ జరిపారు. తదుపరి, తాసిల్దార్ ఉమ లత మాట్లాడుతూ..! మండల కేంద్రంలో ఉన్న భూములకు సంబంధించిన సమస్యలు ఏవైనా ఉన్నట్లయితే ఆ యొక్క సమస్యలను ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతిరోజు ఒక గ్రామం చొప్పున షెడ్యూల్ తయారు చేయడం జరిగిందని ఇ యొక్క షెడ్యూల్ ప్రకారము ఆ యొక్క తేదీలలో ఉన్న గ్రామాల రైతులు వారి భూ సమస్యలను రెవెన్యూ సిబ్బందిని సంప్రదించాలని అన్నారు. ఈ యొక్క కార్యాచరణ యధావిధిగా ఆయా గ్రామాలలో షెడ్యూల్లో పేర్కొన్న తేదీల ప్రకారం సమయాన్నిబట్టి అనుగుణంగా ఉండే గ్రామ పంచాయతీలలో అదేవిధంగా రైతువేదికలలో ప్రతిరోజు 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు రెవెన్యూ సిబ్బంది. ఆయా గ్రామాలలో రైతులకు అందుబాటులో ఉంటారు.ముందుగా ఈనెల తేదీల వారిగా రంగంపేట గ్రామంలో 3న, గొల్లపల్లి 04 న, గిద్ద 05న, ఇసన్నపల్లి 06న, ఘన్పూర్ రెడ్డి పెట్ గ్రామపంచాయతీలో 09 న, ఉప్పల్వాయి 10 న, అన్నారం 11న, కన్నాపూర్ 12 న, పోసానిపేట్ 13 న, రాధాయిపల్లి 16 న, మద్దికుంట 17 న, రెడ్డిపేట్ 18 న, మోషన్ పూర్ 19 న, రామారెడ్డి 20 వ తేదీలలో మండల వ్యాప్తంగా భూ సమస్యలను పరిష్కరించడానికి రెవెన్యూ సిబ్బంది తాసిల్దార్ ఉమలత, ఏ. లక్ష్మణ్ నాయబ్ తాసిల్దార్, బి. రవికాంత్ మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్, జే. విజయ సాగర్ సీనియర్ అసిస్టెంట్, ఎం. ప్రవీణ్ జూనియర్ అసిస్టెంట్, కె. నర్సింలు రికార్డర్ అసిస్టెంట్, బి. రవి రికార్డు అసిస్టెంట్, టీ. ప్రదీప్ కోఆర్డినేటర్, ఇమ్రాన్ కోఆర్డినేటర్ ఈ యొక్క రెవెన్యూ సిబ్బంది ఆయా గ్రామాల రైతుల సమస్యల దరఖాస్తు ఫారాలను సేకరించడానికి షెడ్యూల్ ప్రకారము ఆయా గ్రామాలకు రావడం జరుగుతుందని తెలిపారు.



## రాజంపేట మండలంలో నేటి నుంచి 6 వరకు భూభారతి రెవెన్యూ సదస్సులు



**రాజంపేట జూన్ 2 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల కేంద్రంతో పాటు ఆయా రెవెన్యూ గ్రామాలలో భూభారతి రెవెన్యూ సదస్సులు జూన్ 3 నుంచి 6, 2025 వరకు నిర్వహించనున్నట్లు తహసిల్దార్ జానకి సోమవారం తెలిపారు. ఈ సదస్సులు రాజంపేట, ఆర్గొండ, గుండారం, పొందుర్తి, కొండాపూర్, తలమడ్ల, పెద్దయిపల్లి, సిద్దాపూర్ గ్రామాలలో నిర్వహించనున్నారు. భూమికి సంబంధించిన వివిధ సమస్యలు, రికార్డుల సవరణలు, హక్కుల స్థిరీకరణ వంటి అంశాలపై ప్రజలు తమ దరఖాస్తులను సంబంధిత ఆధారాలతో సమర్పించవచ్చని ఆమె సూచించారు. దరఖాస్తు చేసేందుకు పాత పాస్ బుక్, ఆధార్ కార్డు, రిజిస్టర్ డాక్యుమెంట్ వంటి డాక్యుమెంట్లు అవసరమని తెలిపారు. భూభారతి చట్టం అమలులో భాగంగా ఈ సదస్సులు ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిందని పేర్కొన్నారు. భూ సమస్యల పరిష్కారానికి ఈ కార్యక్రమాలు మంచి అవకాశం కావడంతో ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ జానకి పిలుపునిచ్చారు. మరిన్ని వివరాల కోసం రాజంపేట తహసిల్దార్ కార్యాలయాన్ని సంప్రదించవచ్చని తెలిపారు.



## బిజెపి ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి న్యూస్ జూన్ 2:** కామారెడ్డి భిక్కనూర్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవఓ సందర్భంగా మండల కేంద్రంలో  జెండాను ఎగురవేశారు.  భిక్కనూర్ మండల అధ్యక్షులు ఉప్పరి రమేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎంతోమంది తెలంగాణ పోరాటంలో ప్రాణ త్యాగలు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు కోసం పోరాడిన అమరులను స్మరించుకుంటూ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ%శీ% నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అత్తెలి తిరుమలేష్ ఉపాధ్యక్షులు నాగర్తి నరేందర్ రెడ్డి  కిసాన్ మోర్చా అధ్యక్షులు జైపాల్ రెడ్డి జిల్లా ఓబిసి కార్యవర్గ సభ్యులు యాదగిరి గౌడ్ జిల్లా కార్యవర్గ సభ్యులు రెడ్డి గారి రమేష్ రెడ్డి రంజిత్ కుమ్మరి నరేందర్ లింగారెడ్డి విలాస్ రెడ్డి రామచంద్ర రాము రాములు రవీందర్ బిజెపి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**రాజంపేట జూన్ 2 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాదవ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం, గ్రామానికి చెందిన ఎలకంటి కవితకు రూ.22,000 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు. యాదవ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం అమరులు చేసిన త్యాగాలను స్మరించుకోవాలని, ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు జూకంటి సుధాకర్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు బెస్త చంద్రం, సీనియర్ నాయకులు కే. వీరన్న, ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షులు జమీల్, కిసాన్ సెల్ గ్రామ అధ్యక్షులు అందాల సురేష్, గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షులు దొబ్బల ప్రవీణ్, మైనారిటీ నాయకులు షాదుల్, సొసైటీ డైరెక్టర్ సాయి బాబా, శ్రీరామ్ సురేష్, ఇందిరమ్మ ఇండ్ల డైరెక్టర్ దొబ్బల దుర్గం, గ్రామ ఉపాధ్యక్షులు బోయిని నర్సింలు, గ్రామ మైనారిటీ అధ్యక్షులు ముస్తాక్ అలీ, తదితరులు పాల్గొన్నారు.



## రసవత్తరంగా సాగిన లక్ష్మాపూర్ కుస్తీ పోటీలు

ఎల్లారెడ్డి జూన్ -2 (ప్రజా జ్యోతి ) ఎల్లారెడ్డి మండలం లక్ష్మాపూర్ గ్రామంలో సోమవారం కుస్తీ పోటీలు రసావత్తరంగా సాయి. గ్రామంలో పెద్దమ్మ తల్లి బోనాల ఉత్సవాల్లో భాగంగా ఆదివారం బోనాల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సోమవారం  గ్రామస్తులు సమక్షంలో కుస్తీ పోటీలను నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామం నుంచి మల్లయోధులు తరలిరావడంతో కుస్తీ పోటీలు పోటాపోటీగా జరిగాయి. టెంకాయ నుంచి మొదలైన కుస్తీ పోటీలు  వెండి ఇక్కడ ఎంతో ముగిశాయని గ్రామస్తులు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాజీ సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు




**ఎల్లారెడ్డి జూన్-2(ప్రజా జ్యోతి)** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా సోమవారం ఎల్లారెడ్డి మండలంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక ఆర్డీవో కార్యాలయంలో ఎల్లారెడ్డి ఇంచార్జ్ ఆర్డీవో సబ్ కలెక్టర్ కిరణ్మయి జాతీయ పతకాన్ని ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఇంచార్జి ఎంపీఓ ప్రకాష్, తహశీల్దార్ కార్యాలయం నందు, తహశీల్దార్ ప్రేమ్ కుమార్, మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ మహేష్, డీఎస్పీ కార్యాలయంలో డిఎస్పీ శ్రీనివాస్ రావు, సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో రవీందర్ నాయక్,పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ బొజ్జ మహేష్, మానవ విద్య వనరుల కార్యాలయంలో ఎంఈఓ రాజులు, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ లక్ష్మీనారాయణ, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ నిజాం, ఆటవిశాఖ కార్యాలయంలో రేంజ్ అధికారి ఓంకార్ నాయక్, ప్రభుత్వ ఆసుపత్రిలో సూపర్ ప్రెసిడెంట్ రవీంద్ర మోహన్ తో పాటుగా వివిధ ప్రభుత్వ కార్యాలయాలతో పాటు ప్రైవేట్ పాఠశాలలో జెండా ఎగురవేసి తెలంగాణ విశిష్టతను వివరించారు. గ్రామాల్లోని పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ సెక్రెటరీ జెండా ఎగరవేశారు.





## ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**బిబిపేట్ మండల్ ప్రజా జ్యోతి జూన్ 2** బిబిపేట మండల కేంద్రంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సోమవారం బీబీపేట మండలంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారి పూర్ణచంద్రోదయకుమార్ జాతీయ పతాకాన్ని ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించి తెలంగాణ విశిష్టతను వివరించారు.. స్థానిక తహసిల్దార్ కార్యాలయం నందు ఎమ్మార్వో సత్యనారాయణ, గ్రామపంచాయతీ ఆవరణలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంపీడీవో పూర్ణచంద్ర ఉదయ్ కుమార్, బీబీపేట పోలీస్ స్టేషన్ ఆవరణలో సబ్ ఇన్స్పెక్టర్ ప్రభాకర్, విద్యుత్ కార్యాలయంలో ఏఈ విజయ భాస్కర్, బీబీపేట బస్టాండ్ ఏరియాలో వివిధ పార్టీల అధ్యక్షులు పతాకావిష్కరణ చేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. మరియు బీబీపేట మండల వివిధ గ్రామాల పంచాయతీల యందు పంచాయతీ సెక్రటరీలు పతాకావిష్కరణ చేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఇట్టి కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి పూర్ణచంద్ర ఉదయ్ కుమార్, మండల రెవెన్యూ అధికారి సత్యనారాయణ, ఏపీవో అబ్బ గౌడ్ సొసైటీ చైర్మన్ ఏదుల ఇంద్రసేనారెడ్డి మాజీ చైర్మన్ పరిగి ప్రేమ్ కుమార్ సొసైటీ డైరెక్టర్లు వివిధ పార్టీల అధ్యక్షులు నాయకులు పుర ప్రముఖులు పాల్గొన్నారు.

## అమరవీరులకు ఘనంగా నివాళులు



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 2.** అమరవీరుల త్యాగం తెలంగాణ వచ్చింది.కామారెడ్డి పట్టణ కేంద్రంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అమరవీరుల స్థూపానికి పూలమాలలు అర్పించి వారు అర్పించిన ప్రాణ త్యాగాలను స్మరించుకొని వారికి ప్రగాఢ సానుభూతి తెలియపరిచిన పున్న రాజేశ్వర్ ముదిరాజ్ కామారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు ఈ కార్యక్రమంలో పంపరి శ్రీనివాస్, కన్నయ్య. మెడికల్ రాజు. మెహర్. పురుషోత్తం మరియు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**నాగిరెడ్డిపేట్,జూన్02(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండలంలో సోమవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ శ్రీనివాస్ రావు జాతీయ పతకాన్ని ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఇంచార్జి ఎంపీడీవో ప్రభాకర్ చారీ,వ్యవసాయ కార్యాలయంలో వ్యవసాయ అధికారి సాయికిరణ్,పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ మల్లారెడ్డి పాటుగా ఆయా గ్రామపంచాయితీలో పంచాయితీ కార్యదర్శులు,వివిధ ప్రభుత్వ పాఠశాలతో పాటు ప్రైవేట్ పాఠశాలలో జెండాను ఎగురవేసి తెలంగాణ విశిష్టతను వివరించారు.

## ఆటో యూనియన్ నూతన కార్యవర్గం ఎన్నిక

**రామారెడ్డి జూన్02 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలో ఆదివారం సాయంత్రం ఆటో యూనియన్ సంఘ సభ్యుల సమక్షంలో నూతన కార్యవర్గం ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు ఉస్కె సురేష్, ఉపాధ్యక్షులు ఎర్ర రాజు, ప్రధాన కార్యదర్శి,దండ బోయిన రవి,సహాయ కార్యదర్శి,భూంపల్లి స్వామి,కోశాధికారి దేమే సురేష్,రూట్ డైరెక్టర్స్, లచ్చపేట నర్సింలు,మంద లక్ష్మీనారాయణ, ఎస్.కె ఫయాజ్,ఎతు రాజుల రవి,సలహాదారులు ఉస్కె స్వామి,ఉస్కె రాజేందర్ ( మెకానిక్), నామాల లింబాద్రి, దండ బోయిన రాజయ్య,బైండ్ల జీవన్, జి.శంకర్,దూడ్కా సుధాకర్,ఎల్లగొండ సంతోష్ తదితరులు సంఘ సభ్యుల సమక్షంలో నూతన కార్యవర్గం ఏర్పాటు చేయడం జరిగింది.



## భూభారతి సదస్సును రైతులు సద్వినియోగం చేసుకోవాలి



**నిజాంసాగర్ మే 2 ప్రజా జ్యోతి** రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారం కోసం నూతనంగా తీసుకొచ్చిన భూభారతి రెవెన్యూ సదస్సులు రైతులు సద్వినియోగం చేసుకోవాలని నిజాంసాగర్ మండల రెవెన్యూ అధికారి బిక్షపతి సూచించారు. జూన్ 3 నుంచి భూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. మంగళవారం వెల్గనూర్ పంచాయతీ కార్యాలయం వద్ద సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రెండు టీములు వస్తాయని వారికి భూ సమస్యలు ఏమైనా ఉన్నట్లయితే దరఖాస్తు ఇవ్వాలని పేర్కొన్నారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

## ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**మాచారెడ్డి ప్రజాజ్యోతి జూన్ 2.** మాచారెడ్డి మండల కేంద్రంలో సోమవారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పగడాల బాలచంద్రం ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగురవేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్లు భూక్యా హంజినాయక్, గద్దం మమత బాబు, నారాయణ, మల్లేశ్ యాదవ్, శ్రీశైలం, మండల నాయకులు గోవింద్ రెడ్డి, గంగారెడ్డి, రాఘవేంద్రరావు, బాలగౌడ్, నర్సింలు, శ్రీనివాస్ గౌడ్, వెంకట్ రెడ్డి, ఎడపల్లి శ్రీనివాస్, నాగిరెడ్డి, సుదర్శన్ గౌడ్, లోయపల్లి రాజు, రాజా గౌడ్, అజీజ్, రమేష్, మాజీ మండల్ కోఆప్షన్ అబ్దుల్ ఖాన్, మాజీ ఉప సర్పంచ్ తోకల కిషన్, యూత్ జనరల్ సెక్రెటరీ చల్ల కృష్ణ, గజ్యానాయక్ తండా బిఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రెటరీ భూక్యా భాస్కర్, బ్యాంక్ గఫర్, బుస శ్రీనివాస్, బిఆర్ఎస్ కార్యకర్తలు ఎజాజ్, దొనకంటి రాజు, తుమ్మ శ్రీనివాస్, సాయిరాం, సల్మాన్ ఖాన్, శంకర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.ల




## నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన గంగాసాగర్



**బీబీపేట మండల్, ప్రజాజ్యోతి, జూన్ 2 :** బీబీపేట మండల, కేంద్రంలో నూతన మండల రెవెన్యూ అధికారిగా ఎస్ గంగాసాగర్ సోమవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. తాను సదాశివనగర్ మండలం నుండి బదిలీగా ఇక్కడికి వచ్చానని చెప్పారు. మాజీ తహసిల్దార్ సత్యనారాయణ సదాశివ నగర్ కు బదిలీపై వెళ్లారు.



## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి జూన్ 02** బాన్సువాడ పట్టణ కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర అవిర్భవ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయ శంకర్ సార్ విగ్రహానికి ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ గౌ కాసుల బాలరాజు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు మాజీ మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్ మాజీ రైతు బంధు జిల్లా అధ్యక్షులు అంజి రెడ్డి సొసైటీ అధ్యక్షులు కృష్ణ రెడ్డి జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఖాలేక్ మాజీ ఎం పిపి ఏజాజ్ విట్టల్ రెడ్డి బాబా నార్ల రవీందర్ గారు నర్సన్న ఉదయ్ కిరణ్ ఇల్యాస్ వెంకటేష్ మోతి లాల్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.



## కామారెడ్డి రక్తదాతల సమూహం ఆధ్వర్యంలో ఐఐటి ర్యాంకర్ మునీబ్ కు సన్మానం

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 2. కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన సయ్యద్ ఇస్మాయిల్ సంజీద తబస్సుమ్ ప్రభుత్వ ఉపాధ్యాయుల కుమారుడు సయ్యద్ మునీబ్ జాతీయ స్థాయిలో ఐఐటి లో 2664 ర్యాంక్ సాధించిన సందర్భంగా సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా కర్షక్ బి.ఎడ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ కె రషీద్ మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన మునీబ్ జాతీయ స్థాయిలో 2664 ర్యాంక్ సాధించడం జిల్లాకే గర్వకారణం అని అన్నారు.కష్టపడి చదివితే ఎంతటి ఉన్నత లక్ష్యాన్ని అయినా సాధించవచ్చునని అన్నారు.

ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు, కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ హైమద్, ఉపాధ్యక్షులు పర్శ వెంకటరమణ,విజయరామరాజు,కిషన్ లు పాల్గొనడం జరిగింది.

# త్రివర్ణ పతకంను ఎగురవేసిన కామారెడ్డి ఎమ్మెల్యే



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 2.** తెలంగాణ 11వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి చేతుల మీదుగా సోమవారం త్రివర్ణ పథకంను ఎగురవేశారు. కామారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావం సందర్భంగా జాతీయ జెండాను ఎగరవేసి వందనాలు స్వీకరించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి తో పాటు బిజెపి జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు, బిజెపి జిల్లా పట్టణ నాయకులు పాల్గొన్నారు.

# కొలతల ప్రకారంగా ఇందిరమ్మ ఇండ్లు..

### పంచాయతీ కార్యదర్శి సుజాత



**ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిది జూన్ 02** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులు ప్రభుత్వ మార్గదర్శకాలు, కొలతల ప్రకారంగా నిబంధనల మేరకు నిర్మించుకోవాలి అని పంచాయతీ కార్యదర్శి సుజాత అన్నారు.పెద్ద కొడపగల్ మండలములోని సముందర్ తండాలో మంజూరైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు భూమి పూజ చేసి మార్కింగ్ వేశారు.ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి సుజాత మాట్లాడుతూ.... లబ్దిదారులు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకొని, ప్రభుత్వం తెలిపిన కొలతల ప్రకారం ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు బిల్లుల విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఉండవని సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించి బిల్లులు చెల్లించేలా కృషి చేస్తారని తెలిపారు. ఇళ్ల నిర్మాణాలలో జాప్యం చేయకుండా త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## వాహన తనిఖీలు



**ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిధి జూన్ 02** పెద్ద కొడపగల్ మండలంలోని బేగంపూర్ చౌరస్తాలో వాహనాలను స్థానిక ఎస్సై మహేందర్ తనిఖీ చేశారు. ద్విచక్ర వాహనాలను నడిపేవారు హెల్మెట్ ను, కారు నడిపేవారు సీట్ బెల్టు ధరించాలన్నారు. వాహనాలు నడిపేవారు రోడ్డు భద్రత నియమాలను పాటించాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్‌షాక్‌తో పాడి గేదె మృతి

**నాగిరెడ్డిపేట్,జూన్02(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండలంలోని అక్కంపల్లి గ్రామానికి చెందిన బండ గోపాల్ అనే రైతు గేదె ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురై మృతి చెందిందని బాధితుడు తెలిపారు. సోమవారం గ్రామానికి తాగునీటిని అందించే బోరుబావికి కొన్ని రోజుల క్రితం బోరుబావికి సరఫరా చేసే విద్యుత్ వైరు కింద పడిపోయి ఉందని దానిని ఇప్పటి వరకు సరి చేయకపోవడంతో అటు వైపు మేత వేయడానికి వెళ్లిన గేదె విద్యుత్ షాక్ తగిలి అక్కడిక్కడే మృతి చెందినట్లు బాధితుడు తెలిపారు.గేదె సుమారు రూ.70,000 విలువ ఉంటుందని రైతు వాపోయాడు. చనిపోయిన గేదెకు సంబంధిత అధికారులు నష్ట పరిహారం ఇప్పించాలని రైతు కోరాడు.



## రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

### తహశీల్దార్ శ్రీనివాస్ రావు

**నాగిరెడ్డిపేట్,జూన్02(ప్రజాజ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారం కోసం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులోకి తెచ్చిన నేపథ్యంలో నేటి నుంచి 17 తేదీ వరకు మండలంలోని వివిధ గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ శ్రీనివాస్ రావు తెలిపారు.ఈ సందర్భంగా మంగళవారం అచ్చాయిపల్లి,రామక్కపల్లి గ్రామంలో అచ్చాయిపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద రెవెన్యూ సదస్సు నిర్వహిస్తున్నామని,ఈ సదస్సులో భూ యజమానుల రైతులు తమ భూమి రికార్డు నందు ఏదైనా తప్పులు ఉన్నా లేదా రెవెన్యూ రికార్డు నందు పేర్లు నమోదు కాకపోయినా,గతంలో సాదాబైనామా దరఖాస్తు చేసుకున్న,విస్తీర్ణంలో తప్పులున్న మరే ఇతర భూ సమస్యలున్నా ఈ రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకోవాలని అట్టి దరఖాస్తులను పరిశీలించి సమస్యలు పరిష్కరిస్తామని సూచించారు.ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులు తీసుకుంటామని,ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



## రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

**బిబిపేట మండల్ ప్రజా జ్యోతి జూన్ 2** రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారం కోసం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమల్లోకి తెచ్చిన నేపథ్యంలో నేటి నుండి 10 వ తేదీ వరకు మండలంలోని వివిధ గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ గంగాసాగర్ తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం మహమ్మదాపూర్ రైతు వేదిక జనగామ గ్రామ సచివాలయం బుధవారం మల్కాపూర్ గ్రామ సచివాలయం యాడవరం రైతు వేదిక గురువారం కోనాపూర్ గ్రామ సచివాలయం రామ్ రెడ్డి పల్లి గ్రామ సచివాలయం శు క్రవారం ఇస్సానగర్ గ్రామ సచివాలయం ఉప్పరపల్లి గ్రామ సచివాలయం షేర్ బిబిపేట్ గ్రామ సచివాలయం సోమవారం రామచంద్రపురం గ్రామ సచివాలయం తుజాల్పూర్ గ్రామ సచివాలయం మంగళవారం బిబిపేట్ రైతు వేదిక ల యందు నిర్వహిస్తామని ఈ సదస్సులో భూ యజమానుల రైతులు తమ భూమి రికార్డు నందు ఏదైనా తప్పులు ఉన్న లేదా రెవెన్యూ రికార్డు నందు పేర్లు నమోదు కాకపోయినా గతంలో సాదా బైనమా దరఖాస్తు చేసుకున్న విస్తీర్ణంలో తప్పులున్న మరే ఇతర భూమి సమస్యలు ఉన్న ఈ రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకోవాలని అట్టి దరఖాస్తులను పరిశీలించి సమస్యలు పరిష్కరిస్తామని సూచించారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు దరఖాస్తులు తీసుకుంటామని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# బాన్సువాడలో రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు



**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి జూన్ 02.** బాన్సువాడలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు బాన్సువాడ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జుబేర్ అనంతరాము అంబేద్కర్, ప్రొఫెసర్ జయశంకర్, తెలంగాణ అమరవీరుల స్తూపానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, తెలంగాణ ఉద్యమకారులకు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బోడ చందర్, మోచి గణేష్, రమేష్ యాదవ్, సాయిబాబా, చాకలి మహేష్, చాకలి సాయిలు, శివ సూరి,శంకర్, సంజయ్,సమీర్,మరియు బోర్లం బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



# ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినికి సన్మానం

### మండల టాపర్ గా బోర్లం గ్రామానికి చెందిన గాయత్రి

**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి జూన్ 02** బాన్సువాడ మండలం పరిధిలోని బోర్లం గ్రామానికి చెందిన బసిరెడ్డి గాయత్రిని సోమవారం సబ్ కలెక్టర్ కిరణ్మయి తన కార్యాలయంలో సన్మానించారు. పదవ తరగతిలో 576 మార్కులు సాధించి మండల టాపర్గా ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు శాలువా కప్పి మేమెంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కిరణ్మయి మాట్లాడుతూ నసురుల్లాబాద్ మోడల్ స్కూల్లో చదివి మండల టాపర్ గా నిలిచినందుకు అభినందించారు. మేలైన విద్యను విద్యార్థులకు అందించినట్లయితే ఉన్నత శిఖరాలకు చేరుకోవడంలో ముందుంటారని నేటి విద్యార్థులే రేపటి భావి భారత పౌరులుగా అవుతారని అన్నారు ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కిరణ్మయి సిబ్బంది విద్యార్థి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవవేడుకలు

**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి జూన్ 02.** బాన్సువాడ సోమవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా ఎం ఎల్ ఏ క్యాంప్ ఆఫీస్ కార్యాలయంలో పోచారం శ్రీనివాస్ రెడ్డి జాతీయ పతకాన్ని ఎగురావేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. సబ్ కలెక్టర్ కార్యాలయం మున్సిపల్ ,ఎంపీడీవో, ఎం ఆర్ ఓ కార్యాలయంలో వివిధ కార్యాలయాల్లో సబ్ కలెక్టర్ కిరణ్మయి మున్సిపల్ కమిషనర్ ఎమ్మార్వో ఎంపీడీవో ఐసిడిఎస్ కార్యాలయంలో వివిధ అధికారులు జెండాను ఎగురవేసి తెలంగాణ విశిష్టతను వివరించారు.